www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

శుక్రవారం , 21-06-2024 సంపుటి : 3. సంచిక :88 పేజీలు 4 వెల:రూ. 2.00

PRINTED : ANANTAPUR CIRCULATED : ANANTAPUR,SRI SATYASAI,PRAKASHAM,+



## రూరల్ సీఐ ఈరన్నకు ఉత్తమ అవార్డు

హిందూపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-ఇటీవల జరిగిన శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘాతో లేపాక్షి మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన హిందూపురం రూరల్ సీఐ ఈరన్నకు ఉత్తమ వార్డును ప్రకటిస్తూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సిబ్బంది ఈరన్నకు శుభాకాంక్షలు తెలిపారు.



# డి పట్టాలో రియల్ వెంచర్ ..


# తహశీల్దార్ కార్యాలయం చేరిన పంచాయితీ..


వివరాలు 2 లో










# డి పట్టాలో రియల్ వెంచర్ ..

## తహశీల్దార్ కార్యాలయం చేరిన పంచాయితీ..

(మొదటి పేజీ తరువాయి)

తాడిపత్రి,,జూన్ 20.అక్షర టైమ్స్:-సాగు ద్వారా సంక్రమించిన భూమిని కోట్ల రూపాలయలకు ఆశపడి రియల్ వెంచర్లకు విక్రయిస్తున్నారని ఎమ్మార్పీస్ నాయకుడు శ్రీనివాసులు ఆరోపించారు. అతనికున్న డి పట్టా క్యాన్సిల్ చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ను తహశీల్దార్ ఆంజనేయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ లింగుట్ల రవీంద్రనాథ్ అనే స్థానికేతరుడు గతంలో సాగు అనువంశికము ద్వారా తాడిపత్రి మండలం చల్లవారి పల్లి గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 121 లో 5 ఎకరాలు పొంది ఉన్నాడన్నారు. తిరిగి వంకపరంబోకు స్థలం అయిన 123-ఏ లో 1.5 ఎకర డి పట్టా పొందాడని ఆరోపించారు. ఎంతో మంది పేదలు ఉండగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఈ పెద్దలే కనిపించారా అని ప్రశ్నించారు. అంతేకాకుండ సాగు చేయాల్సిన భూమి ని సాగు చేయకుండా రియల్ వెంచర్ నిర్వాహకులకు కోట్ల రూపాలకు విక్రయిస్తున్నాడని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ఆ భూమి యొక్క డి పట్టా క్యాన్సిల్ చేసి ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేశామన్నారు. అంతేకాకుండా గన్నెవారి పల్లి, చల్లవారి పల్లి, తిప్పారెడ్డి పల్లి తదితర 10 గ్రామాలలో ఎట్టి కార్యక్రమము చేసే స్థానిక హరిజన వాడకు చెందిన దళితులకు ఇవ్వాలని వినతి పత్రంలో పొందు పరచామని తెలియజేశారు.

### తహశీల్దార్ వివరణ :

సాగు ద్వారా సంక్రమించిన డి పట్టా భూముల్లో రియల్ వెంచర్ లు చట్ట విరుద్ధమైనవి. వాటికి ఎటువంటి అనుమతులు ఉండవన్నారు. వీఆర్వో ల ద్వారా విచారించి అక్కడ రియల్ వెంచర్ నిర్వహించినట్లైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అంతేకాకుండా అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తూనే ఉన్నామన్నారు. ఇళ్ల పట్టాలు లేని వారు తమ ఆధార్, రేషన్ కార్డు తో తీసుకొని వచ్చి సంభంధిత సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మదనపల్లి శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

నల్లచెరువు,జూన్ 20.అక్షర టైమ్స్:-

అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు బాలకిషోర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గుండె వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శిబిరం నందు మధుమేహం,బిపి,ఈసిజి,2డి ఏకో పరీక్షలు నిర్వహించగా మందికి అంజియోగ్రాం అవసరమని తెలిపి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి అనంతపురం కిమ్స్ సవేరా ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాలని తెలిపామన్నారు. అవసరమైన వారికి స్టంట్,బైపాస్ స్జరీ వంటివి ఆరోగ్య శ్రీ ద్వారా చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు కరే రవి తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

### -ఎస్ఎఫ్ఐ డిమాండ్




హిందూపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-

పట్టణంలోనీ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు,నీట్ పరీక్ష 2024 ఫలితాలు నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున నీటి పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని భారత విద్యార్థి పర్లేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు, దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్ష నిర్వహణ ఎన్ టి ఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీటి పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తిరిగి పరీక్ష నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఎస్ఎఫ్ఐ నాయకులు జై చంద్ర, చంద్రశేఖర్ ,జస్వంత్, పవన్ ,లిఖిత్, అభి, హసేన్, మహేష్ ,విక్రమ్ ,సురేష్, మంజునాథ్ పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ హెచ్ డి పి.అంబేద్కర్ సర్కిల్లో ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ఉద్యాన పంటలకు ఉపాధి హామీ అనుసంధానం హర్షనీయం

అక్షర టైమ్స్:-రాష్ట్ర రైతాంగం సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం పట్ల మండల జనసేన పార్టీ నాయకులు గంజికుంట రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్ర రైతాంగం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయాన్ని అనుసంధానం చేయాలని కోరుతోందని, గతంలో ఏ ప్రభుత్వం తీసుకొని సంచలన నిర్ణయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్నారని వారు తెలిపారు. ఈ చర్య రాష్ట్ర రైతాంగం సంక్షేమం పట్ల పవన్ కళ్యాణ్ కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. పంటల వ్యయం తగ్గడానికి ఈ చర్య దోహదం చేస్తుందని అన్నారు. అప్పుల బాధతో మృతి చెందిన కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులతో ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయాన్ని అనుసంధానం చేస్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర రైతాంగం కలలు సకారం అయినట్లు జనసేన నాయకులు గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య, రహంతుల్లా, వినోదం నారాయణస్వామి, ఉట్టి నరసింహులు, లోకేష్ తెలిపారు.



## ఘనంగా ఏఐసిఎఫ్ 28వ వార్షికోత్సవం

అనంతపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-

అరవింద్ నగర్ లోని జీసస్ కంపాషన్ చర్చ్ లో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసిఎఫ్) 28వ వార్షికోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు మోజస్ అనిల్ కుమార్ ప్రార్థన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరారి విక్టరీ డేనియల్ మాట్లాడుతూ.. ఏఐసిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజు దళిత క్రైస్తవుల హక్కులు, సంక్షేమం గురించి ప్రారంభించిన ఏఐసిఎఫ్ నేటికీ 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏఐసిఎఫ్ ను మరింత బలోపేతం చేసి క్రైస్తవులకు అండగా నిలిచేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి కాంతి జాన్ వెస్లీ, ఐసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ సభ్యులు నెల్లూరి కిరణ్ కుమార్, ప్రణయ్, జీవన్ షాలెం, జిల్లాలోని పాస్టర్లు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మలేరియా డెంగ్యూ వ్యాధిపై అవగాహన



యాడికి,జూన్ 20.అక్షర టైమ్స్:-

మండలంలోని వేములపాడు,రాయల చెరువు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలోని మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ప్రభుత్వ వైద్యాధికారుల ఆధ్వర్యంలో గురువారం మలేరియా డెంగ్యూ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలలో నీటి నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం నీటి తొట్టెలను శుభ్రపరచాలన్నారు. అదేవిధంగా దోమతెరను తప్పకుండా వాడాలని సూచించారు, మనం పరిశుభ్రతను పాటించి మలేరియా డెంగ్యూ వ్యాధిని తరిమి కొడదామని విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపర్వైజర్ షబ్బీర్, ఆరోగ్య కార్యకర్త నాగరాజు, ప్రిన్సిపాల్ మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## కనేకల్ పర్యటించిన కేంద్ర కరువు బృందం




కనేకల్,జూన్ 20.అక్షర టైమ్స్:-

కనేకల్ మండలంలోని సొల్లాపురం గ్రామంలోని గురువారం కేంద్ర కరువు బృందం పర్యటించారు. 2023 - 24 సంవత్సరపు రబి సీజన్లలో పప్పు సెనగ సాగు చేసే పంట నష్టపోయిన వ్యక్తులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు. అనంతరం పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖి కార్యక్రమం సొల్లాపురం గ్రామ సచివాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రీయ కరువు పథకాల గురించి అమలుపై సమక్షించారు. సొల్లాపురం గ్రామంలోని రైతులు నష్టపోయిన పంట పొలాలను వాటి వివరాలను కేంద్ర బృందంతో వివరించారు. తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు: జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు

నార్పల,జూన్ 20.అక్షర టైమ్స్:-

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ సాయం చేసే గుణం కొందరికే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ గా నారా భువనేశ్వరి కొన్ని వేల కుటుంబాల జీవితాలలో వెలుగులునింపుతూ అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్నారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, పి ఎల్ లక్ష్మీనారాయణ, బొందలవాడ విజయ్, ఆలం నరేంద్ర, ప్రసాద్ నాయుడు, దుగుమర్రి హనుమంత రెడ్డి, నడిమింటి రాము, తలారి హరీష్, తుంపెర నాగేష్,తలారి మహేష్, గణేష్,చిత్ర నాగరాజు, మధు, నితిన్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం శుభ పరిణామం

### - జనసేన జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు ఆధ్వర్యంలో

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పలాభిషేకం




అనంతపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-

జనసేన అధ్యక్షులు పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పదవి ఎన్డీఏ కూటమి ఇవ్వడం శుభ పరిణామమని జనసేన జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి తమ హర్షం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సారధ్యంలో జన రంజక పరిపాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తారని సంజీవ నాయుడు పేర్కొన్నారు. అనంతరం జేఎన్టీయూ క్యాంపస్ లో విద్యార్థుల సమక్షంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బలిజ కుల పెద్దలు పేరూరు శ్రీనివాసులు, వెన్నెల కృష్ణ, బండమీదపల్లి గోపాలు, అనంతపురం నగర జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు గ్రంధిదివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, జనసేన నాయకులు తోట ప్రకాష్, తేజేష్ కుమార్, మనేరు సురేష్,చరణ్ జనసేన వీర మహిళ పేరూరు మహాలక్ష్మి, నాయకులు బళ్లారి సుధాకర్, కార్తీక్ రాయల్, యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి చైర్మన్ గా ఏలూరి సాంబశివరావు...?

జూన్ 20.అక్షర టైమ్స్:- తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఏలూరిని నియమించడంపై చంద్రబాబు సర్కార్ చూస్తుందని తెలుస్తుంది.. రాష్ట్ర మంత్రి మండలి లో ఏలూరి కి మంత్రి స్థానం దక్కకపోవడంతో ఏలూరి కి సముచిత స్థానం కల్పించాలని, అలాగే బాపట్ల జిల్లా లో ఎన్డీఏ కూటమి ఘన విజయానికి కారకులైన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి టిటిడి చైర్మన్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం...



# కోదండ రామాలయం చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు ఏరివేత



ఓడిస,జూన్ 20.అక్షర టైమ్స్:-
సున్నంపల్లి గ్రామం శ్రీ కోదండ రామాలయం చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల్లో ఉండే పిచ్చి మొక్కలను ఆలయ అభివృద్ధి సంకల్పకులు ఏ చంద్రశేఖర్ తో పాటు బి అశోక్, వి ఆంజనేయులు, ఎస్ రామాంజనేయులు కే శివయ్య కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొని పిచ్చి మొక్కలు పరిశుభ్రంగా ఏరువేశారు ఈ సందర్భంగా వారిని గ్రామ ప్రజలు అభినందించారు



# కొండూరు వేణుగోపాలరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



హిందూపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-
స్థానిక పట్టణంలోని హిమని కోల్డ్ స్టోరేజ్ నందు గురువారం హిందూపురం నియోజకవర్గ వైకాపా నేత హిమని కోల్డ్ స్టోరేజల యాజమాని కొండూరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ శుభ సందర్భంగా ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కటింగ్ చేశారు. పట్టణంలోని స్థానిక హిమని కోల్డ్ స్టోరేజ్ నందు కొండూరు వేణుగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కేక్ కటింగ్ చేసి కార్యమానికి ఏఐసీసీ మెంబెర్, సేవామందిర్ ట్రస్ట్ అధక్షులు కెటి. శ్రీధర్ పాల్గొని జన్మ దినం శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్ఛం అందించారు. ఆయనతో పాటు హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, చిలమత్తూరు మండల నాయకులు రాజా రెడ్డి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, కోటిపి హనుమంత రెడ్డి, కొటిపి బసిరెడ్డి, గోవిందరెడ్డి, నరసింహా రెడ్డి తదితర నాయకులు ఉన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కేటి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నా ఇష్టం దైవం శ్రీ ధర్మస్థళం మంజునాథ్ స్వామిని మరియు శ్రీ షరిడీ సాయి బాబాని మనసారా కోరుకుంటూన్నానని వేణుగోపాల్ రెడ్డికిదపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పరిగి మండలం బిందునగర్ వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలో నీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గోన్నారు.

# పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణ్ దుర్గం,జూన్ 20.అక్షర టైమ్స్:-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుమడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి నాయకులు రాజగోపాల్ తదితరులుఈ సందర్భంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన వారికి ఎమ్మెల్యే సురేంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారురేపు అసెంబ్లీ లో ఎమ్మెల్యేలు అందరూ కూడాఎన్నికైన తరువాత ప్రమాణస్వీకారం కూడా చేయబోతున్నారు

# మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

హిందూపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ, చేనేత, జౌలీ టెక్స్టైల్ శాఖ మంత్రిగా గురువారం విజయవాడలో పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి సవితమ్మకు పరిగి మండలం టిడిపి నాయకులు బంధువులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం 11:30 నిమిషాలకు వెలగపూడి సచివాలయం భవనంలో తనకు కేటాయించిన ఛాంబర్ నందు వేదమంత్రాల నడుమ ఆమె పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, బంధువులు, అభిమానులు తరలి వెళ్లారు. పదవీ బాధ్యత స్వీకరణ అనంతరం ఆమెకు పెద్ద ఎత్తున పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. మండలం నుండి మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ, సోమప్ప, రమేష్, మారుతి ప్రసాద్, గిరీష్ కుమార్, తిలక్ తదితరులు ఉన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం



నల్లచెరువు,జూన్ 20.అక్షర టైమ్స్:-
మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 238 ఏళ్ల తర్వాత ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఈ మేరకు గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది అంతా కలిసి రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఆ బోర్డు ఏర్పాటై ఇప్పటికీ 238 ఏళ్ళు అయిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రత్యేక జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించి సీనియర్ ఉద్యోగులకు సన్మానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని రెవిన్యూ సిబ్బంది అంతా కలిసి ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం రెవిన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు నీటి పన్నులతో సహా పలు అంశాలపై తహసిల్దార్ రవికుమార్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇకపై రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కరిస్తామన్నారు. పాత పద్ధతిలోనే వన్ బి వంటి ఇతర సేవలు అందుతాయాన్నారు. అనంతరం సీనియర్ వీఆర్ఏలు వెంకట దాస్, నరసింహులను దృశ్యాలువ కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ క్రాంతి,సర్వే డీటి రమణబాబు,ఆర్ఐ అశోక్ కుమార్,విఆర్వోలు,సర్వేయర్లు, వీఆర్ఏలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పార్య పుస్తకాలు పంపిణీ చేసిన జడ్పిటిసి



వీర్లపాడుజున్ 20.అక్షర టైమ్స్:-
రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బ్యాగ్స్ బూట్లు అదేవిధంగా రెండు జతల యూనిఫామ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాగా ఈరోజు వీరులపాడు మండలం లోని ఆరు హై స్కూల్స్ కి మరియు అల్లూరు ఎంపీపీ స్కూల్ కు వీరులపాడు మండల ఎంపీపీ తో కలిసి జడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్య విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులు విద్య పై దృష్టి పెట్టి మొదటి నుంచే ఎంతో ఆసక్తిగా చదవాలని సూచించారు అనంతరం మధ్యాహ్నం భోజనం యొక్క మెనూ ను పరిశీలించడం జరిగింది.

# ఉపాధి హామీ నిధులపై ఉప ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు..




జూన్ 20.అక్షర టైమ్స్:-ఉపాధి హామీ నిధులపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ పథకంలో నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై గురువారం పవన్ సమీక్షించారు. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకంపై సోషల్ ఆడిట్ జరిగే తీరు, నిధుల దుర్వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విద్యుత్తు ఘాతానికి రైతు మృతి



నార్పల,జూన్ 20.అక్షర టైమ్స్:-
మండలం పరిధిలోని బొందలవాడ గ్రామానికి చెందిన రైతు చంద్రమౌళి విద్యుత్తు ఘాతానికి గురై మృతి చెందారు. మోటర్ ఆన్ చేస్తుండగా స్టార్టర్ పెట్టకు విద్యుత్ ప్రవహించడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది.

# ఢిల్లీలో డేంజర్ స్థాయిలో ఎండలు..



జూన్ 20.అక్షర టైమ్స్:-ఒకవైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు.. గత 72 గంటల్లో వడదెబ్బకు ఢిల్లీ, నోయిడాలో 15 మంది మృతి.. ఢిల్లీలో 5 మంది, నోయిడాలో 10 మంది మృతి.. వడదెబ్బ కారణంగా దాదాపు 36 మంది ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చేరిక

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో లేనట్లే : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అమరావతిజూన్ 20.అక్షర టైమ్స్:-ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కేంద్రంలో ఉన్న ఎన్డీయే సర్కార్ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధమవుతోంది. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో స్టీల్ ప్లాంట్‌ను వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ పథకంలో భాగంగా ప్రైవేటీ కరించేందుకు దూకుడుగా అడుగులు వేసిన కేంద్రం...ఇప్పుడు రాష్ట్రంలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో ఆచితూచి స్పందిస్తోంది. ఈ క్రమంలోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో లేదని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు..


# ఉయ్యూరు లో చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తిచేసి పేదవారికి ఇవ్వాలి.! తెదేపారాష్ట్రఉపాధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్






ఉయ్యూరు,జూన్ 20.అక్షర టైమ్స్:-
గతంలో చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసుపార్ధసారది గారికి టీడీపిరాష్ట్ర ఉపాధ్యక్షులువై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ గారువిజ్ఞప్తి చేసారు. గృహనిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలోని సారథి గారి క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల సాకారం చేయాలని ఆలోచనతో నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల ఇళ్లు నిర్మించారని కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి కనీస వసతులు కల్పించకుండా వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. ఇప్పుడు చంద్రబాబు గారుతిరిగి అధికారంలోకి వచ్చినందున అర్హులైన పేదవారందరికి వాటిని అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన శ్రీనివాస్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, కృష్ణా జిల్లా సాగర సాధికార కన్వీనర్ వీరస్వామి పలువురు టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకి కాంగ్రెస్ టెన్షన్



కడప, జూన్ 20.అక్షర టైమ్స్:-

ఏపీలో మాత్రం ఎవరూ ఊహించని విధంగా వైసీపీని కాంగ్రెస్ పార్టీ కమ్మేస్తుందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. వారి మధ్య ఏపీలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పెర్ఫార్మెన్స్ బాగుందనే అభిప్రాయాన్ని అగ్రనేతలు షర్మిల దగ్గర వ్యక్తం చేశారని ప్రచారం జరుగుతోంది. రాయలసీమలో మెజారిటీ ముస్లింల ఓట్లు కాంగ్రెస్‌కు పట్టాయి. సీమలో వైసీపీ ఘోర పరాభవానికి కాంగ్రెస్ కారణమని ఆ పార్టీ అధిష్టానం నమ్ముతోంది. రాష్ట్రవ్యాప్తంగా గతంలో తమకు సాంప్రదాయంగా ఉన్న ఓటు బ్యాంక్ మళ్లీ కాంగ్రెస్ వైపు మళ్లిందని అభిప్రాయపడుతున్నారు. ఈ ఐదేళ్లు కష్టపడితే.. 2029 నాటికి ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా.. సీట్లు కూడా తెచ్చుకోవచ్చనే ఆలోచనలో ఉన్నారు. దీంతో.. వైసీపీలో అసంతృప్తిగా ఉన్నవారికి గాలం వేసే పనిలో కాంగ్రెస్ పడింది.జగన్ నియంతృత్వ పోకడలతో ఉక్కపోతకు గురైనవారు, వైసీపీలోనే ఉంటే భవిష్యత్ శూన్యం అవుతుందని భావించిన వారు కాంగ్రెస్ వైపు చూస్తారని ఓ అంచనా. అలాంటివారిని డైరెక్ట్‌గా సంప్రదించాలని సోనియా, రాహుల్.. షర్మిలకు చెప్పినట్టు తెలుస్తోంది. తలకిందుల తపస్సు చేసినా వైసీపీ ఓటు బ్యాంక్ టీడీపీ, జనసేన, బీజేపీ వైపు సిఫ్ట్ అవ్వదు. ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా కాంగ్రెస్ తోనే ఉంటారు.కాంగ్రెస్ స్థానంలో వైసీపీ వచ్చింది కాబట్టి.. ఆ పార్టీ వైపు సిఫ్ట్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ బలపడితే.. ఆ ఓటు బ్యాంక్ తమ వైపు తిప్పుకోవచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తుంది. పైగా వైసీపీలో ఉంటే నాయకులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే పరిస్థితి ఉండదు. అదే కాంగ్రెస్ లో చేరితే స్వాతంత్ర్యం ఎక్కువ. తెలంగాణలోని బీఆర్ఎస్ పరిస్థితే ఏపీలో వైసీపీకి పట్టేలా ఉంది. మరో ఏడాదిలో ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ పెర్ఫార్మెన్స్ సరిగా లేకపోతే గ్రౌండ్ లెవెల్ ఓటు బ్యాంక్ మొత్తం కాంగ్రెస్ కు సిఫ్ట్ అయ్యే అవకాశం ఉంది.దీనికి తోడు.. పక్కనే ఉన్న తెలంగాణ, కర్నాటకలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండటం, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలం పుంజుకోవడం ఏపీలో కలిసి వస్తుందనే అభిప్రాయాన్ని సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల వరకూ గ్రౌండ్ లెవెల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తే.. ఆ తర్వాత వైసీపీ క్యాడర్ కాంగ్రెస్ లోకి వచ్చే ఛాన్సెస్ లేకపోలేదు. ఏపీలో కాంగ్రెస్ బలపడటాన్ని పరోక్షంగా చంద్రబాబు కూడా స్వాగతిస్తారు. కాంగ్రెస్ బలపడితే ప్రత్యర్థి బలహీనపడినట్టే.. అది టీడీపీకి లాభం చేస్తుంది. ఈ వ్యూహంలో భాగంగా చంద్రబాబు కాంగ్రెస్ బలపడటాన్నే కోరుకుంటారు. మొత్తానికి జగన్ కు ఇప్పుడు అన్ని సుడిగుండాలే కనిపిస్తున్నాయి.అయితే.. జగన్ ఈ విషయాన్ని గ్రహించే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. ఏపీలో ఫలితాలు వచ్చి 2 వారాలు అవుతున్నా.. ఇంతవరకూ ఈవీఎంల ట్యాంపరింగ్ పై స్పందించని జగన్ .. సడెన్‌గా ట్వీట్ చేశారు. బ్యాలెట్ బాక్సుల ద్వారానే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు వచ్చినపుడు ఈ ట్యాంపరింగ్ అంశం గుర్తు రాలేదేమో కానీ.. ఇప్పుడు 11 సీట్లు వచ్చినపుడు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే.. ఇదంతా ట్యాంపరింగ్ గురించి కాదని కొంతమంది అంటున్నారు. కాంగ్రెస్ కూడా ఇప్పుడు ఈవీఎంల అంశాన్ని తెరపైకి తెస్తుంది. కాంగ్రెస్‌కు లేవనెత్తిన అంశానికి మద్దతు పలికితే ఆ పార్టీ ఏపీలో ఆపరేషన్ ఆకర్ష్ ని నిలిపివేస్తుందని జగన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఏ రాజకీయ పార్టీ అయినా పార్టీని పెంచుకోవడానికే చూస్తారు. జగన్ అంశాల వారీగా తమకు మద్దతిచ్చాడని సొంతపార్టీ బలోపేతం కాకూడదని ఎవరూ అనుకోరు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలివే..

-దేశ వ్యాప్తంగా పలు కొత్త ప్రాజెక్టుల నిర్మాణం.

-14 రకాల పంటలకు మద్దతు ధర పెంపు..

న్యూ ఢిల్లీ,జూన్ 20.అక్షర టైమ్స్:-:కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది... వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి, జొన్న, పత్తి సహా 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే, సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వరి పంటకు కనీస మద్దతు ధరను రూ.117 అదనంగా పెంచడంతో.. క్వింటాల్ ధాన్యం ధర రూ.2300కు చేరింది.తాజా పెంపుతో పలు పంటల మద్దతు ధరలు (క్వింటాల్) ఇలా..వరి (సాధారణ రకం) రూ.2,300బీ వరి (గ్రేడ్-ఎ)- రూ.2,320బీ జొన్న (హైబ్రిడ్) రూ.3,371, జొన్న (మాల్దండి) 3,421బీ సజ్జలు రూ.2,625, రాగులు 4,290, మొక్కజొన్న రూ.2,225, వేరుశెనగ 6,783, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.7280, నువ్వులు రూ.9,267, సోయాబీన్ (పసుపు) 4,892, పెసలు రూ.8,682, పత్తి (మధ్యరకం) రూ.7,121, పత్తి (లాంగ్ స్టెపెల్) రూ.7,521, కంది రూ.7,550, మినుము రూ.7,400కి చేరాయి. ▶▶ మహారాష్ట్రలోని విధావన్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ పోర్టును రూ.76,200 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇది పూర్తయితే ప్రపంచంలోనే టాప్- 10 పోర్టుల్లో ఒకటిగా నిలవనుంది... ఈ పోర్టు నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పది లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నట్లు అంచనా!! ▶▶ గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో మొత్తం రూ.7,453 కోట్లతో చెరో 500 మెగావాట్ల సామర్థ్యంతో ఆఫ్‌షోర్ పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

అలాగే, వారణాసిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

▶▶ 2,869.65 కోట్లతో కొత్త టెర్మినల్ భవనం నిర్మాణంతో పాటు రన్‌వేల విస్తరణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించింది!

# కొల్లకుంట అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే




హిందూపురం,జూన్ 20.అక్షర టైమ్స్:-పట్టణంలో కొల్లకుంట ఒకటవ వార్డులో కొల్లకుంట-2 అంగన్వాడి కేంద్రంలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ రెడ్డి రమణమ్మ , సూపర్వైజర్లు శాంతి, అనిత ఆధ్వర్యంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు . అంగన్వాడి కేంద్రాలలో ఉన్న చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు, మంచి పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, వీటిని అంగన్వాడి కేంద్రాల ద్వారా మంచి పోషక ఆహారం అందజేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం పాఠశాల దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ఆంగ్ల విద్యను అందిస్తున్నారని తెలిపారు. వీటితోపాటు పౌష్టిక ఆహారాలైన కోడిగుడ్డు ,పాలు, రకరకాల కూరగాయలతో, ఆకూరలతో వండిన ఆహారాన్ని అందిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్క తల్లి దండ్రులదని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ ముద్దు - కాన్వెంట్ వద్దు , అంగన్‌వాడీ విద్య - ఆటపాటల విద్య అనే నినాదాలతో ర్యాలి నిర్వహించి, అంగన్‌వాడీ పిలుస్తోంది అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో సిడిపిఓ రెడ్డి రమణమ్మ ,సూపర్వైజర్లు శాంతి, అనిత , బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరుణ్ ,పట్టణంలోని పలు అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాళ్ళు, అంగన్వాడి విద్యార్థులు విద్యార్థుల తల్లులు, ఐదు సంవత్సరాలు లోపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పథక కార్మికుల సమస్యల పరిష్కరించాలని

## -నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యకి సిఐటియు

## ఆధ్వర్యంలో వినతిపత్రం



నందిగామ,జూన్ 20.అక్షర టైమ్స్:-

పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను యధాతథంగా కొనసాగించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారు. వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలే. కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోయినా, ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో రాకపోయినా అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారు. అనేక సంవత్సరాలుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్నారు.అయితే నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను పని నుండి తొలగిస్తామని అక్కడక్కడ కొందరు మాట్లాడుతున్నారు. అనేక సంవత్సరాలుగా ఇబ్బందులకోర్చి పని చేస్తున్న కార్మికులను తొలగించడం సరైనది కాదని, పాత వారినే నందిగామ నియోజకవర్గంలో అందరూని కొనసాగించాలని కోరుతున్నాము పెరుగుతున్న ధరలకనుణంగా మెనూ రేట్లు పెంచేలా తమరు ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ , సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, వేల్పుల ఏసోబు,కరి వెంకటేశ్వరరావు హుస్సేన్,సుశీల.నాంగేద్రం సత్యవతి

# ఆడుదాం ఆంధ్రాలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు: రోజా



తాడేపల్లి,జూన్ 20.అక్షర టైమ్స్:- ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై టీడీపీ బురద జల్లుతోందని మాజీమంత్రి రోజా మండిపడ్డారు. తాడేపల్లిలో ఆమె మాట్లాడుతూ.. "ఆడుదాం ఆంధ్రా ఖర్చు రూ.100 కోట్లు అయితే.. స్కామ్ జరిగింది రూ.100 కోట్లు అని టీడీపీ నేతలు చెబుతున్నారు. స్కామ్ ఇలా కూడా అవుతుందా?. క్రీడాకారులకు ఇచ్చిన నగదు బహుమతులు గుర్తు లేవా?. నేను, సిద్దార్థ్ అవినీతి చేశామనడం హాస్యాస్పదమే అవుతుంది" అని అన్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



తాడేపల్లి,జూన్ 20.అక్షర టైమ్స్:-

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన అభ్యర్థులతో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో క్యాంప్ కార్యాలయంలో సమావేశమైన వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ సీఎం వైయస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు

# నూతన డీజీపీగా

# ద్వారకా తిరుమలరావు



అమరావతి,జూన్ 20.అక్షర టైమ్స్:- రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న ఆయన్ను కో ఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించి పోలీసు దళాల అధిపతిగా (హెచ్ఓ పీఎఫ్)గా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన ద్వారకా తిరుమలరావు ప్రస్తుతం రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారుల సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కర్నూలు ఏఎస్పీగా మొట్టమొదటి పోస్టింగ్ చేపట్టారు. తర్వాత కామారెడ్డి, ధర్మవరంలో ఏఎస్పీగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్పీగా పదోన్నతి పొందాక... అనంతపురం, కడప, మెదక్ జిల్లాలతో పాటు విజయవాడ రైల్వే, సీఐడీ, సీబీఐ విభాగాల్లో ఎస్పీగా పనిచేశారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 20% జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. తిరుమలరావుకు నిక్కచ్చిగా వ్యవహరించే సమర్థ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది.నెలన్నర పాటు డీజీపీగా కొనసాగిన హరీష్‌గుప్తా వైకాపాతో అంటకాగుతున్నారన్న ఫిర్యాదులపై సార్వత్రిక ఎన్నికల సమయంలో కేవీ రాజేంద్రనాథరెడ్డిపై బదిలీ వేటు మేన ఎన్నికల సంఘం... హరీష్‌కుమార్ గుప్తాను డీజీపీగా నియమించింది. మే 8న డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్‌కుమార్ గుప్తా దాదాపు నెలన్నర పాటు ఆ పోస్టులో కొనసాగారు. ఇటీవల చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా ట్రాఫిక్‌ను సరిగ్గా నియంత్రించకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వాహనం ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. ఆయన ప్రధానమంత్రికి స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వెళ్లలేకపోయారు. ఈ వ్యవహారంలో డీజీపీ తీరుపై గవర్నర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. వీటితోపాటు సీనియారిటీని దృష్టిలో పెట్టుకుని ద్వారకా తిరుమలరావుకు డీజీపీగా అవకాశం కల్పించినట్లు సమాచారం.

# అమరావతి నిర్మాణంపై శ్వేతపత్రం ...



## చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..

అమరావతి,జూన్ 20.అక్షర టైమ్స్:-: రాజధాని అమరావతి నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రైతులు 1631 రోజులుగా ఆందోళన చేపట్టారని అన్నారు. రాజధాని కోసం సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత రైతులదని తెలిపారు. ఇక్కడి రైతుల పోరాటం భావితరాలకు ఆదర్శమని చెప్పారు. అమరావతిలో గురువారం చంద్రబాబు పర్యటించారు. అమరావతి పరిధిలో కీలకమైన అన్ని ప్రాంతాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఐకానిక్ సెక్రటేరియట్, అసెంబ్లీ, జడ్జిల నివాస సముదాయం, ప్రజాప్రతినిధుల నివాస సముదాయం సహా అన్నింటినీ పరిశీలించారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. అమరావతిని ప్రపంచం అంతా గుర్తించిందని అన్నారు. ఏపీ అంటే అమరావతి, పోలవరమని ఉద్ఘాటించారు. ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసం రాజధాని నిర్మాణం మొదలు పెట్టామని చెప్పారు. అలాంటి రాజధానిని వైసీపీ ప్రభుత్వం అతలాకుతలం చేసిందని మండిపడ్డారు.

PRINTED,PUBLISHED AND 0WNED BY B.JAVEED BASHA printed at M/s Alya Publcation, #7-23s-A Maniyar Street, Near Mair bazar, Tadipairi - 516411, AnantapuramDistrict Andhra pradesh Published at MS Alva Publications.# 7-235-A. Manivar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B. JAVEED BASHA APTEL/2022/16160 Cell: 8330922220 Email: akshratimes@gmal.com